క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం సబ్ స్టేషన్ 33/11కేవీలో మరమ్మతులు నిర్వహిస్తున్నందున బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ సాయికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతారం, తాజ్‌పూర్, పగిడిపల్లి, హన్మాపూర్ గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

దళిత డిక్లరేషన్‌పై స్పష్టత ఇవ్వాలి

భువనగిరిటౌన్ : దళిత డిక్లరేషన్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ప్రజా పర్యవేక్షణ కమిటీ, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరిలో అంబేద్కర్ భవనంలో ఆ సంఘం ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, ప్రజా పర్యవేక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ, విజిలెన్స్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, ఇటుకల దేవేందర్, దుబ్బ రామకృష్ణ, కుతాడి సురేష్, వెంకటేష్, అందే సాయి, దాసు , కొండలరెడ్డి పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో నానక్‌రామ్‌గూడ శంకర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ ఉమామహేశ్వర్ శ్రీకళ, బాలరాజు, ఎండీ మాజిద్, మాజీసర్పంచ్ ఉప్పు ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, మురళీ, పాండు, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సులపై చర్య తీసుకోవాలని వినతి

భువనగిరి క్రైం : ఫిట్‌నెస్ లేని ప్రైవేటు పాఠశాలల బస్సులపై చర్య తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా రవాణాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి అనేక ప్రైవేట్ పాఠశాలల బస్సులు ప్రమాదాలకు గురైతున్నాయన్నారు. అనంత రం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఉన్నత పాఠశాల బాలికల ఆశ్రమంలో, ప్రభుత్వ గిరిజన సంక్షేమ కళాశాల బాయ్స్ హాస్టల్‌లో సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కళ్యాణ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

వివేకానందుడి జీవితం స్ఫూర్తిదాయకం

రామన్నపేట : స్వామి వివేకానందుడి జీవితం నేటియువతకు స్ఫూర్తిదాయకమని ప్రధానోపాధ్యాయులు రత్నమాల, హన్మంతరావులు అన్నారు. మంగళవారం కక్కిరేణి, ఎన్నారం ఉన్నత పాఠశాలలకు చెందిన 122మంది విద్యార్థులకు యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జీవితం–సందేశం పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పాలెం వెంకటేష్, యాట మహేందర్, శ్రీను, బడుగు హరినాథ్, నల్ల ఉదయ్, నల్ల భూమిక పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో గుంతలమయంగా రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని గుంతలమయంగా మారిన రోడ్లను పరిశీలించారు. అనంతరం డీఏఓ శ్రీనివాస్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం , మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, నాయకులు యానాల రాజశేఖర్‌రెడ్డి, రమేష్, పల్లె అనిల్‌కుమార్, ముప్పిడి పాండు, పల్లె రమేష్, శివశంకర్, గణేష్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మోటకొండూర్: ఈ నెల 26,27,28 తేదీల్లో ఎల్‌బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించనున్న ఫోటో ఎక్స్‌పోకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం ఎస్ఐ పాండు , ఫోటోగ్రాఫర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు అప్పల రెడ్డి, రాము, లోడె చంద్రశేఖర్‌గౌడ్, విక్రమ్ ముదిరాజ్, శ్రీనివాస్, భూమండ్ల శివకుమార్, బొజ్జ శంకర్, మానెగళ్ల శశికుమార్, సూర్యకుమార్, పాల్గొన్నారు.

మోత్కూరు : ఈ నెల 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో వీడియో యూనియన్ అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి, అప్పలరెడ్డి, దిడ్డికాడి రాము, నర్సింహ, చీమల వీరస్వామి, గుండు శ్రీను, చేపూరి అనిల్, జిక్కి, విష్ణు, ప్రవీణ్, అస్లాం, శ్రీకాంత్, మహేష్, రాజశేఖర్, జలాల్, వేణు తదితరులు పాల్గొన్నారు.

చేనేతకు రూ.1200 కోట్లు కేటాయించాలి

మోత్కూరు : చేనేత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1200 కో ట్లు కేటాయించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట చేనేత కార్మిక సంఘం నాయకులు వంగరి రాములు, పసునూరి నారాయణ ఉన్నారు.

చెత్త డంపింగ్‌కు యార్డు ఏదీ?

- అనుమతులొచ్చినా ఆలేరులో ఏర్పాటుకాని యార్డు
- ఎంపిక చేసిన స్థలానికి దారిలేని దుస్థితి
- రోడ్ల వెంట, పెద్దవాగులో చెత్త పోస్తున్న సిబ్బంది
- విజృంభిస్తున్న దోమలు
- ఆందోళనలో మున్సిపల్ ప్రజలు



ఆలేరులో ప్రధాన రోడ్డు వెంబడి పారబోసిన చెత్త



ఆలేరు పెద్దవాగులో డంప్ చేసిన చెత్త

ఆలేరు రూరల్: ఆలేరు మున్సిపాలిటీ ఏర్పడి ఐదేళ్లు కావొస్తున్నా పట్టణంలో నేటికీ చెత్త డంపింగ్ యార్డు లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. మున్సిపాలిటీలో సేకరించిన చెత్తను రహదారుల పక్కన, శివారు ప్రాంతాల్లో, పట్టణానికి అనుకొని ఉన్న పెద్దవాగులో పారబోస్తున్నారు. డంపింగ్ యార్డు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతుల వచ్చినప్పటికీ భూసేకరణలో ఆటంకాలు ఏర్పడతున్నాయి. దీంతో ఆలేరు మున్సిపాలిటీలో చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటు జరగలేదు. అయినప్పటికీ అధికారులు, పాలకవర్గం జాప్యం చేస్తూ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నిల్వ ఉన్న చెత్తతో ఇక్కట్లు!

ఆలేరు మున్సిపాలిటీలో రోజూ 2.4మెట్రిక్ టన్నుల తడి, పొడి చెత్తను సేకరిస్తున్న సిబ్బంది దాన్ని తీసుకెళ్లి పెద్దవాగులో డంపింగ్ చేస్తున్నారు. ప్రధాన రహదారి పక్కనే పోస్తుండడంతో ఆ చెత్తను పందులు, కుక్కలు చిందరవందరగా చేస్తుండడంతో అది రోడ్డుపైకి వస్తోంది. వర్షం వచ్చినప్పుడు అది చిత్తడిగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో వాగు కలుషితం అవుతుంది. దోమలు కూడా విజృంభిస్తుండడంతో మున్సిపల్ ప్రజలు అనారోగ్యం బారినపడుతున్నారు.

పలుచోట్ల స్థలం ఎంపిక చేసినా..

డంపింగ్ నిర్మాణానికి మొదట్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల సమీపంలోని ప్రభుత్వం భూమి స్థలం సేకరించారు. అక్కడున్న పాఠశాల విద్యార్థులు, స్థానికుల నుంచి వ్యతిరేకత రావడంతో ఎస్సీ కాలనీ సమీపంలోని ఎర్రకుంట వద్ద ప్రతిపాదించారు. చుట్టపక్కల రైతులు వ్యతిరేకిండంతో రామసముద్రం, సాయిగూడెం సమీపంలో 844 సర్వే నంబర్‌లో 2 ఎకరాలు స్థలాన్ని కేటాయించారు. నిర్మాణం చేపడుతున్న క్రమంలో అక్కడ ఉన్న కొందరు రైతులు వ్యతిరేకించారు. ఇక్కడ ఎంపిక చేసిన డంపింగ్ యార్డుకు సరైన దారి లేకపోవడంతో పనులు ఆగిపోయాయి. దీంతో ఆలేరులో చెత్త డంపింగ్ యార్డు కలగానే మారింది. ఇప్పటికైనా మున్సిపల్ యంత్రాంగం స్పందించి మున్సిపాలిటీలో డంపింగ్ యార్డు నిర్మించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఆలేరు మున్సిపాలిటీ వివరాలు

వార్డుల సంఖ్య	12
నివాస గృహాలు	5,530
జనాభా	22,730
ప్రతిరోజూ సేకరించే చెత్త	2.4 మెట్రిక్ టన్నులు

ఇబ్బందులు పడుతున్నాం



వార్డుల్లో చెత్త పోరుకుపోయి దోమలు వ్యాపిస్తున్నాయి. వార్డుల్లోకి చెత్త సేకరణకు వాహనాలు రావడం లేదు. ఫాగింగ్ చర్యలు చేపట్టడం లేదు. సేకరించిన చెత్తను పెద్దవాగులో డంపింగ్ చేయడంతో అందులోని నీరు కలుషితమవుతోంది. వెంటనే డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలి.

– పులివలుపుల మహేష్, ఆలేరు మున్సిపాలిటీ

డంపింగ్ యార్డు నిర్మిస్తాం



డంపింగ్ యార్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రామసముద్రం పక్కన రెండకరాల స్థలం కేటాయించింది. డంపింగ్‌కు దారిలేక పనుల్లో జాప్యం జరుగుతోంది. రెవెన్యూ అధికారులతో సంప్రదించి దారికి అడిగి డంపింగ్ యార్డు నిర్మిస్తాం. వార్డుల్లో ఎక్కడబడితే అక్కడ చెత్తను వేయకుండదని ఆదేశాలిచ్చాం.

– కె.లక్ష్మి, మున్సిపల్ కమిషనర్, ఆలేరు

చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్‌తో రేపు ఫోన్ ఇన్





వెంకటేశ్వరనాయక్ , మున్సిపల్ కమిషనర్, చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం లోపించి ఉందా.. కాలువల్లో మురుగు నీరు నిలిచి ఉందా.. రహదారుల పక్కన, ఖాళీ ప్రదేశాలు, ఇళ్ల పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి ఉన్నాయా.. డ్రైయినేజీలు, రోడ్లు సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా. అయితే మీ సమస్యలపై నేరుగా మున్సిపల్ కమిషనర్‌తో గురువారం 'సాక్షి' ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

తేది. 25.07.2024 గురువారం
సమయం : ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

దయల్ చేయాల్సిన ఫోన్ నంబర్ : **98499 04150**

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌కు చెందిన మట్టిపల్లి భాగ్యలక్ష్మీకి మంజూరైన రూ.2లక్షల ఎల్ఓసీని మంగళవారం బాధితకుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, బండారు ప్రకాశ్‌రెడ్డి, కొండమడుగు ఎల్లస్వామి, వార్డు అధ్యక్షుడు నార్లకంటి రాంరెడ్డి, ఇటమోని మహేశ్, సప్పిడి చంద్రశేఖర్‌రెడ్డి, నరేందర్, శేఖర్‌రెడ్డి, శ్రీశైలం, సిద్దగోని మహేశ్, బాల్‌రెడ్డి, శ్రీశైలం, బద్దం రాజు, ఎల్లయ్య, నాగెల్లి శేఖర్ పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని వినతి

పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయాలని కోరుతూ పోచంపల్లి ఆకోపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్ మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి అర్బన్‌బ్యాంకు నుంచి పంట రుణాలు పొంది రుణమాఫీకి అర్హత కల్గిన 95 మంది రైతులున్నారని వారందరికీ రుణాలు మాఫీ అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ ఎల్లస్వామి, మేనేజర్ ఆర్. మధుసూదన్, నాయకులు పాక మల్లేశ్, కరుణాకర్‌రెడ్డి, బండారు ప్రకాశ్ రెడ్డి, ఉప్పలయ్య, కీర్తి సంజీవ పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు



గుండాల : మాసాన్‌పల్లిలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ జి.సైదులు

రామన్నపేట : యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని ఎస్ఐ పి.మల్లయ్య అన్నారు. మంగళవారం మునిపంపుల భగత్‌సింగ్ విజ్ఞానకేంద్రంలో మత్తు పదార్థాలు–మూఢ నమ్మకాల నిర్మూలనలో యువత పాత్రపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులకు ఓటీపీ, పాస్‌వర్డ్‌లు చెప్పొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞానదర్శిని వ్యవస్థాపకుడు తాటి రమేష్, విజయ్‌కుమార్, బొడ్డుపల్లి వెంకటేశం, గంటెపాక శివ, తొల్పునూరి చంద్రశేఖర్, జంపాల అండాలు, శ్రీనివాస్, జితేందర్, రమేష్, భిక్షం, సందీప్, ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని ఎస్ఐ జి.సైదులు అన్నారు. మంగళవారం మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, ప్రవీణ్, పంగ రాంరెడ్డి, చుంచు ఆంజనేయులు, ఎర్ర వెంకన్న, మల్లప్ప, ఎం.రాంరెడ్డి, చందర్ రావు, ఎర్ర సోమయ్య, గాలయ్య, కేమిడి సోమయ్య, ఎల్లారెడ్డి, జంగం నర్సయ్య, యాదగిరి, ఊష రామలింగయ్య, బాలయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎస్. కృష్ణయ్య కోరారు. మంగళవారం మండలంలోని కొరటికల్, మొరిపిరాల గ్రామాల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఎంఎన్‌ఆర్' సేవలు అభినందనీయం



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న చంద్రారెడ్డి

సంస్థాన్ నారాయణపురం : మర్రి నర్సిరెడ్డి (ఎంఎన్ఆర్) స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బొంతల చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని పుట్టపాక గ్రామంలో అమరవీరుల 25వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, మర్రి నర్సిరెడ్డి(ఎంఎన్ఆర్) స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో యశోద ఆస్పత్రి హైదరాబాద్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గ్రామస్తులకు వైద్యులు వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ మర్రి వసంతనర్సిరెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు ఏ.పుల్లారావు, దోనూరి నర్సిరెడ్డి, సుర్కంటి శ్రీనివాసరెడ్డి, దొంతగాని పెద్దులు, సీనియర్ జర్నలిస్టు మర్రి మహేందర్‌రెడ్డి, మర్రి మనోహర్‌రెడ్డి, ఐతరాజు గాలయ్య, వర్కాల చంద్రశేఖర్, అమరేందర్, నరసింహ, కొత్త శ్రీకాంత్, రామచంద్రం, సాయికిరణ్, లాలయ్య తదితరులున్నారు.

గ్రామీణ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



మాట్లాడుతున్న చెక్క వెంకటేష్

భువనగిరిటౌన్ : గ్రామీణ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ అన్నారు. తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ విస్తృత స్థాయి సభ్యుల సమావేశం మంగళవారం పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో భుషపాక నరసింహ అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, పుట్ట రమేష్, ప్రవీణ్, శంకర్, యాదగిరి, రాజప్ప, సోమ నరసయ్య, రాములు, చౌదరి, స్వామి, సరిత, భాగ్యమ్మ, నరసమ్మ, అండాలు, మహేంద్ర, ఉమా, కిష్టమ్మ, వసంత ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

భువనగిరిటౌన్ : మహిళలు ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్మర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఆర్పీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

భువనగిరిటౌన్ : దివ్యాంగులపై స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధరణికోట నర్సింహ డిమాండ్ చేశారు. మంగళవారం వీహెచ్‌పీఎస్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కే షబ్బీర్, మచ్చ ఉపేందర్, జాగిల్లపురం అయిలయ్య, సింగారం రమేష్, రజిత, పద్మ, శ్రీను , కొడారి వెంకటేష్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

చౌటుప్పల్ : దివ్యాంగులపై స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలపై చర్య తీసుకోవాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో ఉపేందర్, ఆంజనేయులు, శంకర్, యాదగిరి, యాదమ్మ పాల్గొన్నారు.

నోట్ బుక్స్ అందజేత

యాదగిరిగుట్ట రూరల్: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి సంస్కృత పాఠశాల విద్యార్థులకు దేవస్థానం ఉప ప్రధాన అర్చకుడు శ్రీమాన్ కొడకండ్ల మాధవాచార్యులు, వారి కుటుంబ సభ్యులు మంగళవారం నోట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో హరిప్రసన్న, శ్రీవాణి, సుషేణా చార్యులు ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత

ఆత్మకూరు(ఎం) : పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కృష్ణయ్య మంగళవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండల కేంద్రానికి చెందిన గట్టు శంకర్, తేర్యాలకు చెందిన చొప్పరి భిక్షపతి, రహీంఖాన్‌పేటకు చెందిన కుంచం మల్లయ్య తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకోవడంతో సీఈఐఆర్ విధానంతో దరఖాస్తు చేసుకున్నారు. దీంతో సెల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేసినట్లు తెలిపారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన కనకసేనను మంగళవారం గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి.ఉపేందర్‌జీ, చిల్లా ప్రేమలత, ప్రద్యుమ్నాచారి, గణేష్, గోపాల్‌రెడ్డి, క్రిష్ణ, స్వర్ణలత, రాజబాబు, శ్రీనివాసరావు, సైదులు, దయాకర్, ఉమ, యశోధ, సుధ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పోరుబాట



వలిగొండ : పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

బొమ్మలరామారం: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మర్యాల పంచాయతీ కార్యదర్శి రామానుజా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ర్యాకల శ్రీశైలం ,ప్యారారం వెంకటేష్, సంగి బాలయ్య, శంకరయ్య, దేవేందర్,రామయ్య, వెంకటయ్య, భాస్కర్, సత్యనారయణ పాల్గొన్నారు.

గ్రామాలకు నిధులు కేటాయించాలి

ఆలేరురూరల్ : గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ డిమాండ్ చేశారు. సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని తూర్పుగుడెం, గొలనుకొండ, శర్బనాపురం గ్రామాల్లోని మురుగు కాలువలు రోడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో సత్యరాజయ్య, రాజు, ఎర్రయ్య, నరేందర్, లక్ష్మి, చంద్రకళ, సంగిరాజు, అందజయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

వలిగొండ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని సుంకిశాల గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఈర్లపల్లి ముత్యాలు, కొండే కిష్టయ్య, గర్దాసు నరసింహ, గూడూరు వెంకట నరసింహారెడ్డి, వేముల లక్ష్మయ్య, మంగ బాలయ్య,ధ్యానబోయిన యాదగిరి,ఎండి షాహిద్, పబ్బతిగాని సత్తయ్య, పోలపల్లి పెద్ద స్వామి, కాటపల్లి వెంకటేశం, ఎల్లయ్య, మొగిలిపాక యాదయ్య, మొగిలిపాక స్వామి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. పట్టణ కేంద్రంలోని 35వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవార మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సీపీఎం పట్టణ నాయకుడు బందెల ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య, వనం రాజు, కల్లూరి నాగమణి, ఎనబోయిన లింగం, అప్పల రాములు, పల్లెపాటి జయమ్మ, రియాజ్, తరుణ్, జావేద్, భూలక్ష్మి, లలిత తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం అనాజీపురం గ్రామ పంచాయతీ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం గ్రామ సెక్రెటరీ స్వాతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దయ్యాల నర్సింహ, మల్లేశ్, గునుగుంట్ల శ్రీనివాస్, వెంకటేష్, జహంగీర్, కడారి కృష్ణ, ముచ్చపతి బాలయ్య, వెంకటేష్, పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని..

మండలంలోని నందనం గ్రామం నుంచి సిరివేణి కుంటకు వెళ్లే దారిలో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ డిమాండ్ చేశారు. మంగళవారం నందనం గ్రామ పంచాయతీ సెక్రెటరీకి వినతిప్రతం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, అబ్దుల్లాపురం వెంకటేశ్, కొల్లూరి సిద్దిరాజు, లక్ష్మారెడ్డి, సురుపంగ ప్రకాష్ పాల్గొన్నారు.

గీత కార్మికులకు నిధులు మంజూరు చేయాలి



మాట్లాడుతున్న బోలగాని జయరాములు

ఆత్మకూరు(ఎం) : గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.5వేల కోట్ల నిధులు ఇవ్వాలని కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన గౌడ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపీపీ తండ మంగమ్మను ఘనంగా సన్మానించారు. గౌడ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు గడ్డం దశరథగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం, అంజయ్య, పంజాల నర్సయ్య, నాతి రాజు, పంజాల నర్సయ్య, కోల రాములు, పలుసం రాజు తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యను విమర్శించడం తగదు

ఆలేరురూరల్ : ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతకు లేదని కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు ఎం.ఎ ఎజాజ్, వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ, అశోక్, వెంకటస్వామి, ఎగ్గిడి శ్రీశైలం, సాగర్‌రెడ్డి, ప్రశాంత్, విజయ్, ఉప్పలయ్య, సతీష్, శ్రీకాంత్, అనిల్, జహంగీర్, విక్రమ్, భాస్కర్, శ్రీధర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నూతన కార్యవర్గం ఎన్నిక

మోత్కూరు : పట్టణంలో మిత్ర యూత్ అసోసియేషన్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని పురుగుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తిని శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా కొణతం సత్తయ్య, కార్యదర్శిగా పయ్యంల శ్రీను, సహాయ కార్యదర్శిగా గొడిశాల శ్రీను, కోశాధికారిగా ఏలె నగేష్, ప్రచార కార్యదర్శిగా బొడ్డుపల్లి సతీష్, కార్యవర్గ సభ్యులుగా పురుగుల వెంకన్న, కందుకూరి సత్యం, కొయ్యలకారి వెంకన్న, పిట్టల బాలరాజు, వాసం ప్రసాద్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎండీ.ఇర్ఫాన్ ఎన్నికయ్యారు.

ఎన్‌డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్‌కు వినతి

మోత్కూరు : రైతులకు పంట రుణాల పంపిణీకి అనుమతించాలని కోరుతూ స్థానిక ఎన్‌డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్‌కు మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, సీఈఓ వరలక్ష్మి మంగళవారం వినతిపత్రం అందజేశారు. బ్యాంకు నుంచి రూ.కోటి మంజూరు పంపిణీకి అనుమతించాలని వినతిలో కోరినట్లు తెలిపారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కర్నె యేసుదాస్, అబ్రహాం, హేమలత, పాండు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రణాళిక సంఘం చైర్మన్ చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌చార్జ్ కమిషనర్ దివ్యను హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ శ్రీను ,జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, కుమార స్వామి, సంపత్, నాయకులు రాజు పాల్గొన్నారు.

తుమ్మల నర్సయ్య విగ్రహ ఏర్పాటుకు విరాళం

వలిగొండ : మండలంలోని అరూరు గ్రామంలో మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ తుమ్మల నర్సయ్య విగ్రహ ఏర్పాటుకు మంగళవారం పారిశ్రామిక వేత్త, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీ ఎస్ రెడ్డి రూ.52వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారు నర్సింహారెడ్డి, చెమెయ్య, పోలపాక చంద్రయ్య, స్వామి, బండి రవికుమార్, చిలకమర్రి కనకచారి, ఆవుల సత్యనారాయణ, ఆవుల అంజయ్య, బత్తిని వెంకటేశం పాల్గొన్నారు.

భారతీయ మజ్దూర్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

ఆలేరురూరల్ : పట్టణంలో భారతీయ మజ్దూర్ యూనియన్ 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వే గేటు వద్ద యూనియన్ కార్మికులు జెండా ఎగురవేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదిర్శి పల్లా జోగిరెడ్డి, ప్రిమియర్ యూనిట్ ప్రధాన కార్యదర్శి జలెందర్, నాగేందర్ రెడ్డి, చిరిగె శ్రీనివాస్, డీవీ రెడ్డి, పోచయ్య, సుధాకర్, పాండు, జ్యోతి, శశికళ పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

ఆత్మకూరు(ఎం) : మండలంలోని రహీంఖాన్‌పేట అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పల్లవి, పంచాయతీ కార్యదర్శి స్వాతి, హెచ్ఎం ప్రమీల, అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, మమత, ఆశకార్యకర్త కావ్య పాల్గొన్నారు.

సాగు భూములు కాపాడాలి

సంస్థాన్ నారాయణపురం : సాగు భూముల్లో పోలీస్ బెటాలియన్ ఏర్పాటు చేయకుండా చూడాలని కోరుతూ బాధిత రైతులు మంగళవారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును హైదారాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని 255 సర్వే నంబర్‌లో సుమారుగా 130మంది రైతులం 70ఏళ్లగా భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, మా భూముల్లో పోలీసు బెటాలియన్ ఏర్పాటు చేస్తే తాము తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఐ జిల్లా నాయకుడు బచ్చనగాని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిలివేరు అంజయ్య, బాధిత రైతులు సిలువేరు వీరేశం, సిలువేరు అంజయ్య, మెగావత్ నరసింహ, బానోతు బాలకృష్ణ తదితరులున్నారు.

ఎంపీ 'చామల' జన్మదిన వేడుకలు



మోత్కూరు : కేక్ కట్ చేస్తున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.